సమావేశంలో కేసీఆర్‌కు జైకొడుతున్న మహిళలు

జగిత్యాల జిల్లా బీర్‌పూర్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కవిత. చిత్రంలో ఎమ్మెల్యే సంజయ్‌కుమార్, ఎమ్మెల్సీ రమణ

కాంగ్రెస్ లేఖతో ఆగిన రుణమాఫీ

- బీఆర్ఎస్ గెలిస్తేనే.. ప్రజలు గెలుస్తారు
- గ్యాస్ సిలిండర్‌ను రూ.400కే అందిస్తాం
- గ్యాస్, నిత్యావసర ధరలు పెంచిన మోదీ
- జగిత్యాల రోడ్‌షోలో ఎమ్మెల్సీ కవిత

జగిత్యాల, నవంబర్ 18 (నమస్తే తెలంగాణ): రైతులకు రుణమాఫీ చేయవద్దని కాంగ్రెస్ ఎన్నికల సంఘానికి లేఖ రాసిందని, అందువల్లనే నిలిచిపోయిందని ఎమ్మెల్సీ కవిత ఆరోపించారు. జగిత్యాల నియోజకవర్గపరిధిలో బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ సంజయ్ కుమార్‌కు మద్దతుగా ఆమె శుక్రవారం రోడ్‌షో నిర్వహించారు. వేల మందితో సాగిన రోడ్డుషోలో కవిత మాట్లాడుతూ.. రైతులకు రుణమాఫీ మొదటి విడుత పూర్తి చేశామని, రెండో విడుతలో 21 వేల కోట్ల వరకు రుణమాఫీ చేశామని చెప్పారు. ఇందులో 17వేల కోట్ల రుణమాఫీ జరిగిపోయిందని, మరో ఐదువేల కోట్ల రుణమాఫీ జరగాల్సి ఉండగా, కాంగ్రెస్ నాయకులు.. రుణమాఫీ చేయవద్దని ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేశారని, దీంతో ఐదువేల కోట్ల రుణమాఫీ నిలిచిపోయిందని చెప్పారు. గత సీఎంలు చంద్రబాబు, వైఎస్ ఏనాడైనా రైతుల గురించి, సాగునీరు, కరెంట్ గురించి ఆలోచించారా? అని ప్రశ్నించారు. తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీలు గెలిస్తే కేవలం పార్టీలు మాత్రమే గెలుస్తాయని, బీఆర్ఎస్ గెలిస్తేనే తెలంగాణ ప్రజలు గెలుస్తారని చెప్పారు. దేశంలో 16 రాష్ట్రాల్లో బీడీ కార్మికులు ఉన్నా ఎక్కడా వారికి పెన్షన్ ఇవ్వడం లేదని, సీఎం కేసీఆర్ మాత్రమే ఇస్తున్నారని తెలిపారు. ప్రధాని మోదీ అధికారంలోకి వచ్చేనాటికి గ్యాస్ సిలిండర్ ధర 400 ఉండేదని, ఇప్పుడు దాన్ని రూ.1200కు పెంచి మహిళల నడ్డి విరిచారని విమర్శించారు. ప్రధాని మోదీ సిలిండర్‌తో పాటు, ఉప్పు, పప్పు, ఉల్లిగడ్డ, మంచినూనె ధరలను కూడా పెంచాడని చెప్పారు. సీఎం కేసీఆర్ మూడోసారి సీఎం అయ్యాక సిలిండర్‌ను 400కే అందజేస్తామని, ఆసరా పింఛన్‌ను రూ.5వేలకు పెంచనున్నామని తెలిపారు. పీసీసీ అధ్యక్షుడు 3 గంటల కరెంట్ చాలు అంటున్నారు. అలా ఇస్తే పంటలు పం డుతాయా..? అని ప్రశ్నించారు. బీజేపీ వాగ్దానాలకు, నేతల వ్యవహారశైలికి అంతూపొంతులేదని విమర్శించారు. రోడ్‌షోలో బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ సంజయ్‌కుమార్, ఎమ్మెల్సీ ఎల్ రమణ, జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత, గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రశేఖర్‌గౌడ్ పాల్గొన్నారు.

ఆత్మబలిదానాలన్నీ కాంగ్రెస్ హత్యలే: కవిత

ఖిలీల్‌వాడి, నవంబర్ 18: తెలంగాణలో యువకుల ఆత్మబలిదానాలకు గాంధీ కుటుంబమే కారణమని ఎమ్మెల్సీ కవిత ఆరోపించారు. అమరవీరుల కుటుంబాలకు కాంగ్రెస్ చేసిన మోసాన్ని గుర్తుచేసేందుకు నిజామాబాద్‌లోని తెలంగాణ యూనివర్సిటీ విద్యార్థులు అమరవీరుల స్తూపం వద్ద నిరసన తెలిపారని పేర్కొన్నారు. విద్యార్థుల ఆందోళన వీడియోను శనివారం ఎక్స్ (ట్విట్టర్)లోపోస్టు చేశారు. నిజామాబాద్ విద్యార్థులు, యువత ఆత్మఘోషను వినాలని రాహుల్‌గాంధీకి సూచించారు.

సొమ్మసిల్లిన ఎమ్మెల్సీ కవిత

- ఆరోగ్యం బాగానే ఉందని ట్వీట్

జగిత్యాల, నవంబర్ 18 (నమస్తే తెలంగాణ): జగిత్యాల నియోజకవర్గం పరిధిలోని రాయికల్ మండలంలో శనివారం నిర్వహించిన రోడ్ షోలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సొమ్మసిల్లారు. బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ సంజయ్‌కుమార్‌కు మద్దతుగా నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె రాయికల్ మండలంలోని ఇటిక్యాలలో రోడ్ షోలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత మాట్లాడుతుండగా వేదికపై ఉన్న ఎమ్మెల్సీ కవిత డీహైడ్రేషన్‌కు గురై హఠాత్తుగా కూర్చుండిపోయారు. వెంటనే వేదికపై ఉన్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, ప్రముఖ డాక్టర్ చంద్రశేఖర్‌గౌడ్, స్వతహాగా వైద్యుడైన జగిత్యాల ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్‌కుమార్ చిన్నపాటి వైద్యం చేశారు. పది నిమిషాల తర్వాత కవిత కోలుకొని రోడ్ షోలో మాట్లాడారు. ఇటిక్యాల రోడ్ షో ముగిసిన అనంతరం అదే గ్రామంలో బీఆర్ఎస్ నాయకుడి ఇంట్లో కవిత కాసేపు సేద తీరారు. అదే సమయంలో ఆమె తన ఆరోగ్యంపై ట్వీట్ చేశారు. డీహైడ్రేషన్ వల్ల కొంత అసౌకర్యం అనిపించిందని, ఆరోగ్యానికి ఇబ్బంది లేదని ప్రకటించారు.

ఎన్నికలకు పకడ్బందీ భద్రత

- లక్ష మందితో నిర్వహణ
- నేడు కేంద్ర బలగాల రాక
- 375 కంపెనీల్లో 25 వేల మంది పోలీసులు
- 25 వేల వరకు కానిస్టేబుళ్లు, హోంగార్డులు
- రాష్ట్రం నుంచి మరో 50 వేలకు పైగా సిబ్బంది

హైదరాబాద్, నవంబర్ 18 (నమస్తే తెలంగాణ) : రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల కోసం ఈ సారి లక్ష మందికిపైగా భద్రతా సిబ్బందిని వినియోగించనున్నారు. ఇప్పటికే తెలంగాణ రాష్ట్రానికి వందకు పైగా కేంద్ర బలగాలు రాగా.. మిగిలిన బలగాలు నేడో రేపో వచ్చే అవకాశం ఉంది. మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌లో ఎన్నికలు ముగిసిన నేపథ్యంలో అక్కడి సిబ్బందిని తెలంగాణకు రప్పించే ఏర్పాట్లు చేస్తున్నారు. ఎన్నికలకు ఈసారి 375 కంపెనీలను వినియోగిస్తున్నారు. ఒక్కో కంపెనీకి 60-80 మంది చొప్పున సుమారు 25 వేల మంది ఉంటారు. గత ఎన్నికల కోసం పొరుగు రాష్ట్రాల నుంచి మొత్తం 18 వేల మందికిపైగా పోలీసులను బందోబస్తు తీసుకున్నారు. ఈసారి ఆ సంఖ్యను 25 వేలకు పెంచారు. వీరిలో హోంగార్డు నుంచి, కానిస్టేబుల్ స్థాయి అధికారులు, వారిని ముందుండి నడిపించే ఎస్సీ స్థాయి అధికారులు సైతం తెలంగాణకు రానున్నారు. వీరికి తోడు రాష్ట్రంలో ఉన్న 65 వేలకు పైగా ఉన్న పోలీసులు, 18 వేల మందికిపై హోంగార్డు సిబ్బందిని మొత్తం కలిపి 50 నుంచి 60 వేల వరకు తెలంగాణ పోలీసుల శాఖ ఎన్నికల విధుల్లోకి తీసుకోనున్నది. 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల కోసం కేంద్ర బలగాలు, పొరుగు రాష్ట్రాల సిబ్బంది, మన పోలీసుల మొత్తం కలిపి సుమారు లక్ష మందికిపైగా భద్రతతో ఎన్నికలను నిర్వహించనున్నారు.

BLOCKBUSTER DAWATH 5వ వారం



సుదర్శన్ 35 ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 11.00,2.30,6.00,9.30
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
భ్రమరాంబ - కూకట్‌పల్లి 6.30,9.45 | ఆరాధన - తార్నాక 11.00,2.00,6.00,9.00
విజేత - బోరబండ 11.00,2.00,6.00,9.00 | సాయిపూజ - సూరారం 11.00,2.00,6.00,9.00
మోడ ఎ/సి - ఖమ్మం | SVC జెమిని ఎ/సి - మంచిర్యాల | వెంకటేశ్వర - ఏటూర్‌నాగారం
లలిత మహల్ - నిజామాబాద్ | SVC సినిమా ఎ/సి - గద్వాల్ | శ్రీమాధవ్ 70 ఎ/సి - ఐజా
రాఘవ ఎ/సి - మిర్యాలగూడ | పరమేశ్వరి ఎ/సి - కొత్తగూడెం | అలంకార్ ఎ/సి - సూర్యాపేట్

విజయవంతమైన 2వ వారం

మెగా 70 ఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 6.15,9.15
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 2.15,9.45PM
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్ 6.15,9.45PM
ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి 1.25,7.05
PVR ఫోరంమాల్ ఎ/సి - కూకట్‌పల్లి 10.50PM | ఎఎఎ - అమీర్‌పేట్ 1.05,7.20
PVR గలేరియా - పంజాగుట్ట 3.40PM | ఎఎంఆర్ - మౌలాలి 1.00,7.15
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 10.05PM | ప్లాటినమ్ - అమీర్‌పేట్ 4.00PM
Cinépolis మంజీర మాల్ - కూకట్‌పల్లి తమిళ్: 6.55PM | ఎంక్యూబ్ - అత్తాపూర్ 4.20PM
Cinépolis CCPL - మల్కాజ్‌గిరి తమిళ్: 7.20PM | సినీ స్క్వేర్ - ఉప్పల్ 1.20,7.25PM
Cinépolis డి.ఎల్.ఎస్ - ఉప్పల్ 4.50 PM | ఎం.జె.ఆర్ - నారపల్లి 4.15,10.20PM
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్ 4.50PM | ఏషియన్ రాధిక - కాప్రా 4.20PM
INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 10.10PM | సినీప్లానెట్ - కొంపల్లి 4.05,10.40
లక్ష్మీ కళ - మూసాపేట్ 6.15PM | ప్లాటినమ్ ఎ/సి - గచ్చిబౌలి 10.55PM
జెపి - చందానగర్ 4.20,10.25PM

PRASADS ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 1.35,4.15,6.45 | PVR ఐకాన్ - హైటెక్ సిటీ 1.40PM
AMB ఎఎంబి - గచ్చిబౌలి 11.00,10.40 | మిరజ్ - దిల్‌సుఖ్‌నగర్ 7.50PM
GPR జిపిఆర్ - కూకట్‌పల్లి 1.45 | మిరజ్ - ఐడిపిఎల్ 7.50PM
ఏషియన్ సినీ స్క్వేర్ - ఉప్పల్ 1.25,7.40PM | మిరజ్ - చందానగర్ 7.50PM
ఏషియన్ సినీప్లానెట్ - కొంపల్లి 1.35PM | ఎఎఎ - అమీర్‌పేట్ 4.35PM
ఎంక్యూబ్ - అత్తాపూర్ 1.40PM | మంజీర మాల్ - కూకట్‌పల్లి 10.45PM
ఏషియన్ రాధిక - కాప్రా 4.50PM | CCPL - మల్కాజ్‌గిరి 4.45PM
విజయలక్ష్మి - ఎల్‌బినగర్ 1.45,8.00 | డి.ఎస్.ఎల్. - ఉప్పల్ 2.15,8.20PM
ఎం.జె.ఆర్ - నారపల్లి 7.45PM | మంత్రామాల్ - అత్తాపూర్ 11.30,8.20
PVR సెంట్రల్ -పంజాగుట్ట 1.50PM | సుధ - శాలిబండ 2.15,8.20PM
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 8.20PM | జివికె - బంజారాహిల్స్ 1.40PM
PVR ఫోరంమాల్ - కూకట్‌పల్లి 1.30,8.20 | జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 7.50PM
PVR గల్లేరియా - పంజాగుట్ట 4.55PM | ఎం.పి.మాల్ - కాచిగూడ 4.50PM
PVR ప్రిస్టిజ్ మాల్ - గచ్చిబౌలి 4.50PM | సత్వనెక్లిస్ - కవాడిగూడ 5.00PM
PVR ఎట్రియం - గచ్చిబౌలి 7.35PM | అశోక - వై.జంక్షన్ 8.00PM
PVR యస్2 - మల్లాపూర్ 7.50PM | AMR ఎఎంఆర్ -మౌలాలి 2.30,8.20
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 10.00,8.20PM | ప్లాటినమ్ - అమీర్‌పేట్ 10.00PM
PVR పివిఆర్ - మూసారంబాగ్ 10.30,8.00PM | సికింద్రాబాద్ 11.30,8.00PM
ప్లాటినమ్ - గచ్చిబౌలి 12.00PM
జెపి - చందానగర్ 1.40,7.35PM

విజయవంతమైన 3వ వారం

రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
SVC శ్రీలక్ష్మి 70 ఎ/సి - కర్మన్‌ఘాట్ 11.30,6.30
లక్ష్మి 70 ఎంఎం ఎ/సి - శంషాబాద్ 11.00,2.00,6.00,9.00
తాళ్ళూరి 70 - ఇ.సి.ఐ.ఎల్ 11.00,2.00,6.00,9.00
రేపటి నుండి :
భ్రమరాంబ 70 ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30
PRASADS ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 3.05,9.00PM | PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 10.50PM | Cinépolis CCPL - మల్కాజ్‌గిరి 2.00,11.00PM | INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 7.50,10.40PM
ఏషియన్ రాధిక - కాప్రా 7.45PM | PVR పివిఆర్ - మూసారంబాగ్ 8.00PM | Cinépolis డి.ఎస్.ఎల్ - ఉప్పల్ 10.55PM | INOX ఎం.పి.మాల్ - కాచిగూడ 1.20PM
సినీ స్క్వేర్ - ఉప్పల్ 4.15,10.45PM | PVR ప్రెస్టిజ్ ప్లైమ్ - గచ్చిబౌలి 5.25PM | Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్ 10.30,2.05PM | INOX సత్వనెక్లిస్ మాల్ - కవాడిగూడ 12.30PM
సినీప్లానెట్ - కొంపల్లి 4.45PM | PVR ఐకాన్ - హైటెక్ సిటీ 8.10PM | Cinépolis సుధ - శాలిబండ 10.45,5.10PM | INOX అశోక - వై.జంక్షన్ 10.40PM
ఎంక్యూబ్ - అత్తాపూర్ 1.35PM | PVR ATRIUM -గచ్చిబౌలి 5.00PM | ఎఎఎ - అమీర్‌పేట్ 4.50,10.40PM | ప్లాటినమ్ - అమీర్‌పేట్ 1.30PM
విజయలక్ష్మి - ఎల్‌బినగర్ 7.55,10.30PM | PVR ఎస్2 - మల్లాపూర్ 5.00PM | AMB గచ్చిబౌలి 1.40,7.40PM | టివోలి - సికింద్రాబాద్ 2.00PM
ఎం.జె.ఆర్ - నారపల్లి 1.45PM | మిరజ్ - చందానగర్ 1.50PM | GPR జిపిఆర్ - కూకట్‌పల్లి 1.45PM | ప్లాటినమ్ - గచ్చిబౌలి 1.30PM
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 7.50PM | మిరజ్ - బాలానగర్ 5.00PM | INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 10.50PM | జెపి - చందానగర్ 1.45,7.50PM
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 8.00PM | మిరజ్ - దిల్‌సుఖ్‌నగర్ 2.00PM | లక్ష్మీ కళ - మూసాపేట్ 10.10PM | GEETHA FILM DISTRIBUTORS
PVR ఫోరంమాల్ - కూకట్‌పల్లి 11.00PM | Cinépolis మంజీర మాల్ - కూకట్‌పల్లి 1.00PM
PVR గలేరియా - పంజాగుట్ట 12.50PM

ఇండియాటుడేలో ఎంపీ సంతోష్ తీసిన ఫొటో

- ఎక్స్ వేదికలో షేర్ చేసిన ఎంపీ

హైదరాబాద్, నవంబర్ 18 (నమస్తే తెలంగాణ): తాను తీసిన ఫొటో ఇండియా టుడేలో ప్రచురించడం చాలా ఉత్సుకత కల్గించిందని రాజ్యసభ సభ్యుడు సంతోష్‌కుమార్ తెలిపారు. తాజాగా ఇండియాటుడే ప్రచురించిన 'సింహాల కోసం కొత్త ఇల్లు' కథనంలో తాను గిర్ నేషనల్ పార్క్ సందర్శించిన సమయంలో తీసిన చిత్రాల నుంచి ఓ ఫొటోను ప్రచురించడం సంతోషంగా ఉన్నదని శనివారం ఆయన ఎక్స్ వేదికలో పేర్కొన్నారు. ఈ ఆకర్షణీయమైన చిత్రం ద్వారా మన వన్యప్రాణుల సంరక్షణ ప్రాముఖ్యతను గుర్తించినందుకు జంగిల్ లైట్ ఎడిటర్ రాజ్‌చెంగప్ప, ఇండియాటుడే చీఫ్ ఫొటో ఎడిటర్‌కు, గిర్ పార్క్‌లో అంకితమైన అధికారులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

1300 కోట్లతో 'పీఎం ఉషా' ప్రతిపాదనలు

హైదరాబాద్, నవంబర్ 18 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో డిగ్రీ కళాశాలలు, వర్సిటీల్లో మౌలిక వసతుల కల్పనకు రాష్ట్ర ఉన్నత విద్యా శాఖ అధికారులు 1300 కోట్లకు ప్రతిపాదనలు సమర్పించారు. పీఎం ఉషా పథకం కింద 16 జిల్లాల్లో 60కి పైగా కాలేజీల అభివృద్ధి కోసం ఈ ప్రతిపాదనలు అందజేశారు. దీనికి ఆదివారం నాటితో గడువు ముగియనున్నది. ఉన్నత విద్యాసంస్థల్లో మౌలిక వసతుల కల్పన కోసం గతంలో ఉన్న రాష్ట్రీయ ఉచత్తర్ అభియాన్ (రూసా) పథకం పేరును ప్రధాన మంత్రి ఉచత్తర్ శిక్షా అభియాన్ (పీఎం-ఉషా)గా ఇటీవలే కేంద్ర ప్రభుత్వం మార్చింది. డిసెంబర్ చివరి వారంలో పీఎం ఉషా ప్రాజెక్ట్ అప్రూవల్ బోర్డు సమావేశమై రాష్ట్రాల ప్రతిపాదనలకు ఆమోదం తెలుపనున్నది.

35 కోట్ల పెండింగ్ నిధులు విడుదల

రూసా పథకం కింద రాష్ట్రానికి రావాల్సిన పెండింగ్ నిధులను కేంద్రం ఇటీవలే విడుదల చేసింది. ఈ మేరకు రూసా-2లో 35 కోట్ల పెండింగ్ నిధులు విడుదలయ్యాయి. వీటికి గతంలోనే అనుమతి లభించడం, రూసా గడువు పూర్తికావడంతో ఈ నిధులు వస్తాయా లేదోనన్న అనుమానాలను తొలగిస్తూ ఎట్టకేలకు కేంద్రం వాటిని విడుదల చేసింది.

శభాష్ ఫైర్ స్టాఫ్!

- 17 మందిని కాపాడిన అగ్నిమాపక సిబ్బందికి అభినందన
- రివార్డు, ప్రశంసాపత్రాలను అందజేసిన ఆ శాఖ ఏడీజీ నాగిరెడ్డి

సిబ్బందికి ప్రశంసాపత్రాలు అందజేస్తున్న ఏడీజీ

హైదరాబాద్, నవంబర్ 18 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్ నాంపల్లిలోని బజార్‌ఘాట్ అగ్నిప్రమాద ఘటనలో అగ్నిమాపక సిబ్బంది స్పందన అభినందనీయమని ఆ శాఖ ఏడీజీ వై నాగిరెడ్డి కొనియాడారు. తక్షణమే స్పందించిన సిబ్బంది ధైర్యంతో 17 మంది పౌరుల ప్రాణాలను కాపాడారని కొనియాడారు. సహాయక చర్యల్లో పాల్గొన్న సిబ్బందిని శనివారం ఆయన సత్కరించి, నగదు రివార్డులతోపాటు ప్రశంసాపత్రాలను అందజేశారు. గుడ్ సర్వీస్ ఎంట్రీ నామినేషన్‌కు ఆదేశాలు జారీ చేశారు. ఫోన్ కాల్ స్వీకరించిన వెంటనే ఘటనా స్థలానికి చేరుకొని మంటల్లో చిక్కుకున్న బాధితులను తమ ప్రాణాలకు తెగించి క్షేమంగా కిందికి తీసుకురావడం గొప్ప విషయమని ఏడీజీ కొనియాడారు. ఏడీజీ నుంచి ప్రశంసా పత్రం అందుకున్న వారిలో స్టేషన్ ఫైర్ ఆఫీసర్లు కే చంద్రశేఖర్, కే వెంకర నాగేంద్ర, పీ బసంత్, లీడింగ్ ఫైర్‌మెన్లు నాగయ్య, పవన్‌రెడ్డి, డ్రైవర్ ఆపరేటర్ వినోద్‌కుమార్, ఫైర్‌మెన్లు బీవీఎన్ మూర్తి, ఆర్ ఆదర్శ్, ఎండీ ఐజాజ్ ఉన్నారు.

అరణ్యభవన్‌లో తెలంగాణ ఉన్నతాధికారులతో సమావేశమైన మహారాష్ట్ర ఉన్నతాధికారుల బృందం

హరితహారం అద్భుత కార్యక్రమం

- తెలంగాణ విధానం అనుసరణీయం
- మహారాష్ట్రలోనూ అమలు చేస్తాం
- ఉన్నతాధికారుల బృందం ప్రశంస

హైదరాబాద్, నవంబర్ 18 (నమస్తే తెలంగాణ): తెలంగాణకు హరితహారం పథకం అద్భుతమైన కార్యక్రమమని మహారాష్ట్ర రెవెన్యూ, అటవీశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బీ వేణుగోపాల్‌రెడ్డి ప్రశంసించారు. పచ్చదనం పెంపులో తెలంగాణ విధానం అనుసరణీయమని కొనియాడారు. హరితహారం ఫలితాలను అధ్యయనం చేయడానికి హైదరాబాద్‌కు వచ్చిన మహారాష్ట్ర ఉన్నతాధికారుల బృందం.. శనివారం అరణ్యభవన్‌లో తెలంగాణ అటవీశాఖ ఉన్నతాధికారులతో సమావేశమైంది. రాష్ట్ర అటవీ సంరక్షణ ప్రధానాధికారి (పీసీసీఎఫ్, హెచ్‌ఆఫ్ఎఫ్ఎఫ్) ఆర్ఎం డోబ్రియాల్ మహారాష్ట్ర అధికారులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. తొమ్మిదేండ్లుగా రాష్ట్రంలో అమలవుతున్న హరితహారం ఫలితాలు, విజయాలపై వివరించారు. ఇప్పటిదాకా 292 కోట్ల మొక్కలను నాటామని, 11.44 లక్షల ఎకరాల్లో అటవీ పునరుద్ధరణ పూర్తి చేశామని చెప్పారు. 12 వేల కిలో మీటర్లకుపైగా రహదారుల వెంట మల్టీలెవల్ అవెన్యూ ప్లాంటేషన్ చేపట్టామని, 12,003 నర్సరీలతోపాటు 19,742 పల్లె ప్రకృతి వనాలు, 2,077 బృహత్ ప్రకృతి వనాలు, 1022 ఎకరాల ఇరిగేషన్ భూముల్లో దశాబ్ది సంపద వనాలను ఏర్పాటు చేశామని వివరించారు. తద్వారా రాష్ట్రవ్యాప్తంగా 7.70 శాతం పచ్చదనం పెంచామని తెలిపారు. 2024లో కూడా 20 కోట్ల మొక్కలు రాష్ట్రవ్యాప్తంగా నాటేందుకు లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. తెలంగాణలో పచ్చదనం పెంపు కార్యక్రమాలు బాగున్నాయని, రాజకీయ సంకల్పానికి తోడు అధికారుల కృషి కూడా తోడై అద్భుతమైన ఫలితాలు సాధించారని మహారాష్ట్ర ఉన్నతాధికారి వేణుగోపాల్‌రెడ్డి మెచ్చుకున్నారు.

అమిత్‌షా సభలు అట్టర్ ఫ్లాప్

- 3 సభల్లో జనంలేక ఖాళీ కుర్చీల దర్శనం
- పసలేని ప్రసంగం.. విమర్శలతో సరి



నల్లగొండలో అమిత్‌షా మాట్లాడుతుండగా ఖాళీగా కనిపిస్తున్న కుర్చీలు

నల్లగొండ ప్రతినిధి/వరంగల్ (నమస్తే తెలంగాణ)/గద్వాల, నవంబర్18: నల్లగొండ, వరంగల్, గద్వాలలో శనివారం బీజేపీ అగ్రనేత, కేంద్రం హోంశాఖ మంత్రి అమిత్‌షా పాల్గొన్న సకల జనుల విజయ సంకల్ప సభలు అట్టర్ ఫ్లాప్ అయ్యాయి. అమిత్‌షా రాక ముందు జనం బయటకు బారులు తీయగా.. ఆయన వచ్చాక కూడా అలాగే వెళ్తూ కనిపించారు. ఖాళీ కుర్చీలను చూస్తూనే అమిత్‌షా ప్రసంగాన్ని కొనసాగించారు. ప్రసంగంలోనూ కొత్తదనం, స్థానిక అంశాలు లేకపోగా ఎప్పటిలాగే కేసీఆర్ ప్రభుత్వంపై విమర్శలు చేసి సరిపెట్టారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా.. ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న బీజేపీ అభ్యర్థుల తరపున.. నల్లగొండలోని మేకల అభినవ్ స్టేడియంలో, వరంగల్‌లోని ఖిల్లావరంగల్ వాకింగ్ గ్రౌండ్‌లో, గద్వాల నియోజకవర్గ కేంద్రంలో సకల జనుల విజయ సంకల్ప సభలు నిర్వహించారు. ఈ సభలకు జనం నుంచి పెద్దగా స్పందన కనిపించలేదు. వచ్చిన వారు కూడా మధ్యాహ్నం ఒంటి గంట వరకే సభాస్థలికి వచ్చి వెళ్లిపోయారు. అమిత్‌షా వేదికపైకి వచ్చేసరికి చాలా వరకు కుర్చీలు ఖాళీగా దర్శనమిచ్చాయి. ఖాళీ కుర్చీల మధ్యనే అమిత్‌షా ప్రసంగాన్ని ప్రారంభించారు. ప్రసంగంలోనూ పస లేదని ఆ పార్టీ శ్రేణులే నిరుత్సాహానికి గురైనట్టు సమాచారం. ఎప్పటిలాగే సీఎం కేసీఆర్‌ను విమర్శించాలి కాబట్టి అదే ధోరణితో ప్రసంగించి వెళ్లిపోయారు. కానీ.. బీజేపీ అభ్యర్థులను ఎందుకు గెలిపించాలి? స్థానికంగా ఉన్న అంశాలేమిటి? అనేది ఒక్కటి కూడా ప్రజలకు చెప్పలేకపోయారు. రాష్ట్ర నేతలు రాసిచ్చిన స్క్రిప్టును చదివినట్టు స్పష్టమవుతున్నది.

BLOCKBUSTER నేడే చూడండి

సంధ్య 70 ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
కుమార్ ఎ/సి - కాచిగూడ 11.30,2.30,6.30,9.30
అంజలి ఎ/సి - సికింద్రాబాద్ 11.15,2.15,6.15,9.15
SV సినీస్క్వేర్ - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
లక్ష్మీ కళ - మూసాపేట్ 7.00PM | అమీర్‌పేట్ 1.35,7.25 | గచ్చిబౌలి 10.10,7.20 | తాళ్ళూరి - ఇ.సి.ఐ.ఎల్ 2.15,9.15
PVR ఆర్.కె - బంజారాహిల్స్ 12.30,7.10 | PVR ఎస్2 - మల్లాపూర్ 1.30,10.30 | INOX అశోక - వై.జంక్షన్ 11.10,4.50,10.30 | ఎం.జె.ఆర్ - నారపల్లి 1.25,7.35
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 4.25,10.40 | Cinépolis మంజీర - కూకట్‌పల్లి 3.50,9.45 | మిరజ్ - దిల్‌సుఖ్‌నగర్ 1.0,7.30 | జిపిఆర్ - కూకట్‌పల్లి 10.30,7.30,10.45
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 1.00,7.40 | Cinépolis CCPL - మల్కాజ్‌గిరి 1.15,7.00,10.30 | మిరజ్ - ఐడిపిఎల్ 1.30,10.30 | సినీప్లానెట్ - కొంపల్లి 1.35,7.30
PVR ఫోరంమాల్ - కూకట్‌పల్లి 1.00,7.10,10.40 | Cinépolis డి.ఎల్.ఎస్ - ఉప్పల్ 12.10,7.35 | మిరజ్ - చందానగర్ 1.20,7.30 | విజయలక్ష్మి - ఎల్‌బినగర్ 11.00;4.00
PVR గలేరియా - పంజాగుట్ట 1.00,4.30,7.40,10.50 | Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్ 4.25,7.40,11.00 | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 4.00,10.20 | టివోలి - సికింద్రాబాద్ 4.20,10.20
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 10.35,2.05,7.20 | Cinépolis సుధ - శాలిబండ 1.45,11.00 | లక్ష్మీనరసింహ - మియాపూర్ 4.00,10.20 | ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 12.00,8.15
PVR పివిఆర్ - మూసారంబాగ్ 4.20,11.00 | INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 4.50,10.30 | AMR ఎఎంఆర్ - మౌలాలి 1.45,7.10,10.45 | ప్లాటినమ్ - అమీర్‌పేట్ 4.00,10.30
PVR ప్రెస్టిజ్ ప్లైమ్ - గచ్చిబౌలి 1.55,10.30 | INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 10.25,4.20,10.40 | ఎంక్యూబ్ - అత్తాపూర్ 4.45,10.30 | ప్లాటినమ్ - గచ్చిబౌలి 1.15,7.45,10.30
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 1.10,11.00 | INOX ఎం.పి.మాల్ - కాచిగూడ 1.00,7.10 | సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.15,4.15,10.30 | జెపి - చందానగర్ 10.20,4.15,10.15
PVR ATRIUM -గచ్చిబౌలి 1.30,11.00 | INOX సత్వనెక్లిస్ - కవాడిగూడ 1.05,7.20
వెంకట్రామ - వరంగల్ | ఉషాప్రసాద్ - నిజామాబాద్ | అన్నపూర్ణ ఎ/సి - జమ్మికుంట | రంగ 70 ఎ/సి - కోదాడ | ఏషియన్ ప్రియా - కామారెడ్డి
పివిఆర్‌యస్2 - వరంగల్ | ఆనంద్ ఎ/సి - భూపాలపల్లి | కిన్నెర ఎ/సి - కోరుట్ల | సాయిదత్త